ఆ ముద్దుల ముద్వారావు గారి పెద్ద అమ్మాయి పద్దెనిమిదో ఏట పైటేసుకుందంట... / డియాలో డియాల..

సిన్నవీది సిక్కల సిట్టెమ్మ గారి సిన్న కోడలు నలబయ్యో ఏట నీల్లోసుకుందంట... / డియాలో డియాల..

రంగుల రాజారావు గారి మూడో అమ్మాయి పక్కింటి పుల్లారావు గారి నాల్గో అబ్బాయితో

జంపు జిలాని అంట.... / డియాలో డియాల..

ఇంక మన మెరగంటి మంగతాయారు, గాజుల సిట్టెమ్మ, దుబాయి సత్యవతి ఆళ్ళ ఆళ్ళ మొగుల్లను

వదిలేసినారంట... / డియాలో డియాల...

ఆళ్ళ కదలు నేను సెప్పలేను గాని, ఆళ్ళ నోటితో ఆళ్ళే సెప్పుకుంటారంట... / డియాలో డియాల...

నువ్వు మొదలెట్టవే మంగతాయారు...

అర్ధ రూపాయి ఇచ్చాడు అద్దం కొనుకోమన్నాడు... / డియాలో డియాల... డియ డియ డియాల...

ఒక్క రూపాయి ఇచ్చాడు స్టిక్కర్ కొనుకోమన్నాడు... / డియాలో డియాల... డియ డియ డియాల...

రెండు రూపాయిలిచ్చాడు రిబ్బన్ కొనుకోమన్నాడు... / డియాలో డియాల...

మూడు రూపాయిలిచ్చాడు ముక్కెర కొనుకోమన్నాడు... / డియాలో డియాల...

పది రూపాయిలిచ్చి పాండ్స్ పౌడర్ కొనుకోమన్నాడు...

నలపై రూపాయిలిచ్చి నక్లి నక్లెస్ కొనుకోమన్నాడు...

అన్ని కొనిచ్చి అలంకరించి, ఐదు లక్షలకు బేరం పెట్టి, అసలేమి పసలేని ముసలోడికి నన్నమ్మేసాడు...

పిల్ల నీ బావ నిస్తావా.. తోడికెల్లి తెల్లార తీసుకొస్తాను... / యాలో డియాలో...

పిల్ల నీ బావ నిస్తావా.. ఏడికాస్తా సల్లార బెట్టుకొస్తాను... / యాలో డియాలో...

అమ్మో నా బావ నిస్తానా ? జూనియర్ షారుఖ్.ని జారనిస్తనా !

అమ్మో నా బావ నిస్తానా ? ఇంకో కాజోల్.ని చావనిస్తనా !



www.telugulyrics.org

---

గజ్జెల సప్పుడు విన్నాడా ఎక్కడి కెళ్ళావు అంటాడు... / డియాలో డియాల... డియ డియ డియాల...

గాజులు  వూపుడు విన్నాడా ఎవడికి సైగలు అంటాడు... / డియాలో డియాల... డియ డియ డియాల...

పక్కింటోడికి పొలమారిందా... నువ్వే తలసావంటాడు... / డియాలో డియాల...

పొరిగింటోడికి జ్వరమొచ్చిందా... నీపై దిగులని అంటాడు... / డియాలో డియాల...

దోమ కుట్టిందన్నాన... ఆడ మొగ అంటాడు...    పోని చీమ కుట్టిందన్నాన.. చిన్న పెద్ద అంటాడు...

వాడికి వీడికి లింకులు పెట్టి, ఉన్నవి లేనివి రంకులు కట్టి..

సీలానికి సంకెల్లేసి, చిలకే కొట్టిన జాంపండయ్యాను...   / అయ్యో పాపం ?

పిల్ల నీ బావ నిస్తావా.. నా మొగుడుకున్న ఔటులన్నీ  లేటుకొస్తాను... / యాలో డియాలో...

పిల్ల నీ బావ నిస్తావా.. ఏడికాస్తా సల్లార బెట్టుకొస్తాను... / యాలో డియాలో...

అమ్మో నా బావ నిస్తానా ? అంత గొప్ప లక్కు నీకు దక్కనిస్తనా !

అమ్మో నా బావ నిస్తానా ? వాడికున్న తిక్క నీకు ఎక్కనిస్తనా !

దుడ్డు కావాలన్నాడు, దుబాయి నన్ను పంపాడు... / డియాలో డియాల... డియ డియ డియాల...

ఫ్రిజ్జు టీవి కొంటానే పైసల్ పంపేయి మన్నాడు... / డియాలో డియాల... డియ డియ డియాల...

సోఫాసెట్టు కొంటానే సొమ్ములు పంపేయి మన్నాడు... / డియాలో డియాల...

డబుల్ కాటు కొంటానే డబ్బులు పంపేయి మన్నాడు... / డియాలో డియాల...

ఇయన్నీ పెట్టాలంటే ఇల్లు కావాలన్నాడు...  ఈస్టు ఫేసులో కొంటానే ఇంకా పంపేమన్నాడు...

సొలిడుగా సెటిలయామంటు, బోలెడు ఆసతో ప్లైటే దిగితే...

ఈస్టు ఫేసు ఇంటిలోన, డబుల్ కాటు బెడ్డు మీద, సెకెండ్ సెటప్ చూసి నేను అప్సెట్ అయ్యాను...

పిల్ల నీ బావ నిస్తావా.. అప్పుసెట్టు సెట్టు చేసి తీసుకొస్తాను... / యాలో డియాలో...

పిల్ల నీ బావ నిస్తావా.. దుబ్బాయి సెంటు బుడ్డిలోన ముంచుకొస్తాను... / యాలో డియాలో...

www.telugulyrics.org

అమ్మో నా బావ నిస్తానా ? ఆయిల్ బావిలోన దూకనిస్తాన !

అమ్మో నా బావ నిస్తానా ? వీడి జిడ్డు నీకు అంటనిస్తనా !

ఓరి ఓరి ఓరి ఓరి ... ఈ ముగ్గురి కదలైతే నాకు తెలుసుకాని, ఇదెవరో కొత్త బండిరా.. రుయిమంట గుద్దుకుంట వచ్చేస్తుంది..

ఇలియానాకె ఈర్శపుట్టె నడుమే నాది అన్నాడు... / డియాలో డియాల...

మొమైతుకానుకి దమ్మకు తిరిగే ఉడుకే నాది అన్నాడు... / డియాలో డియాల...

శ్రేయాకే చెమట్లు పుట్టె సోకే నాదని అన్నాడు... / డియాలో డియాల...

అనుస్కానే ఎనక్కి నెట్టే సరుకే నాదని అన్నాడు... / డియాలో డియాల...

ఫ్రెంట్ బాకు చూసాడు మెంటలెక్కి పోయాడు...

అప్పు డౌను చూసాడు అప్పడం అయి పోయాడు...

పేసు చూసి.... / ఆ  పేసు చూసి ?

హా  పేసు చూసి ఫీజ్ అయిపోయి, పార్టు మొత్తం లూజైపోయి...

పాపకు నేను సరిపోనంటు పారిపోయాడు....

అబ్బో అంత గొప్ప ఫెసా.. ? జరా మాకు కూడా చూపిచ్చరాదే....

పిల్ల నీ బావ నిస్తావా.. కంటి సూపుతూనే చప్పరిస్తాను... / యాలో డియాలో...

పిల్ల నీ బావ నిస్తావా.. నోటి మాటతోనే నంజుకుంటూను... / యాలో డియాలో...

ఒకే నా బావ నిస్తను, జూనియర్ షారుఖ్.ని జంట చేస్తాను !

నీకే నా బావ నిస్తను, ఇంతకంటె దట్టగాడు లేదంటాను !

పిల్ల నీ బావ నివ్వకు, నమ్ముకున్న తోడునెప్పుడు వీడనీవకు... / యాలో డియాలో...

పిల్ల నీ బావ నివ్వకు, జీవితాన్ని  మోడుదాక  మారనీవకు... / యాలో డియాలో...

www.telugulyrics.org